## క్లుప్తంగా

### కుంగుతున్న గోదావరి గట్టు రోడ్డు



ధ్వంసమైన గోదావరి గట్టు రోడ్డు

నరసాపురం: పట్టణంలోని గోదావరి గట్టు రోడ్డు ధ్వంసమవుతోంది. పడవలరేవు నుంచి కొండాలమ్మ గుడి వరకు రోడ్డుపై పలుచోట్ల గోతులు ఏర్పడ్డాయి. చాలా చోట్ల రోడ్డు కంగిపోయింది. ఈ రోడ్డుపై నిత్యం వేలాది మంది రాకపోకలు సాగిస్తుంటారు. స్థానికులు మార్నింగ్ వాక్ చేస్తుంటారు. సాయంత్రం గోదావరి తీరానికి విహారానికి పెద్ద సంఖ్యలో ప్రజలు వస్తుంటారు. రోడ్డు సవ్యంగా లేకపోవడంతో ప్రజలు, వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి రోడ్డు మరమ్మత్తులపై దృష్టిపెట్టాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

### బయోకల్చర్‌తో అదనపు ప్రయోజనం



బయో కల్చర్స్ తయారుచేస్తున్న రైతులు

పాలకొల్లు సెంట్రల్: ప్రకృతి వ్యవసాయ సాగు చేస్తున్న రైతులకు బయోకల్చర్‌తో అదనపు ప్రయోజనం ఉంటుందని ప్రకృతి వ్యవసాయం డివిజన్ ఇన్‌చార్జి అప్పారావు చెప్పారు. మండలంలోని వడ్లవానిపాలెం గ్రామంలో గురువారం ఆయన రైతులతో కలిసి బయోకల్చర్ తయారు చేశారు. అనంతరం కోడిగుడ్డు, నిమ్మరసం, ఇంగువ మిశ్రమాన్ని డ్రోన్‌తో స్ప్రే చేయించారు. కోడిగుడ్డు, నిమ్మరసం, బయో కల్చర్ స్ప్రేయింగ్ చేయడం వల్ల మొక్కకు ఎదుగుదల, అన్ని రకాల క్రిమి కీటకాల నివారించడానికి ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో బృంద సభ్యులు అప్పారావు, మురళీకృష్ణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### పార్టీ బలోపేతానికి కృషి

వీరవాసరం: గ్రామ స్థాయిలో వైఎస్సార్ సీపీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వైఎస్సార్ సీపీ వీరవాసరం మండల ఉపాధ్యక్షుడు వీరవల్లి శ్రీనివాస్, అండలూరు బ్యాంకు మాజీ వైస్‌చైర్మన్ కోడే శ్రీనివాస్ పార్టీ నాయకులు తెలిపారు. భీమవరం నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో పార్టీ ఇన్‌చార్జ్ చినమిల్లి వెంకటరాయుడుతో గురువారం వీరవాసరం మండలం బీసీ నాయకులు సమావేశమయ్యారు. పార్టీ భీమవరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ చినమిల్లి వెంకటరాయుడు మాట్లాడారు.

# నిలువ నీడ లేక.. కూర్చోవడానికి సీటు లేక

- ఉచిత బస్సుల్లో ప్రయాణికులకు అవస్థలు
- పెనుమంట్ర మండలంలోని పలు సెంటర్లలో కానరాని షెల్టర్లు
- పట్టించుకోని అధికారులు

పెనుమంట్ర: ప్రభుత్వం స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించింది. ఐతే మహిళలకు సరిపడా బస్సులు ఏర్పాటు చేకపోవడంతో వారు బస్సుల్లో కూర్చోవడానికి సీట్లు లేక నిలువకాళ్లపై ప్రయాణం చేయాల్సివస్తోంది. పెనుమంట్ర మండలంలోని పలు సెంటర్లలో బస్ షెల్టర్లు లేక ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ బస్సు వచ్చే వరకు వేచి ఉండి తమ గమ్యస్థానాలకు వెళ్లాల్సి వస్తోంది.

**షెల్టర్లు లేవు**

బ్రాహ్మణచెర్వు సెంటర్‌లోని భీమవరం రోడ్డులో, నత్తారామేశ్వరం సెంటర్‌లో, పెనుమంట్ర హైస్కూల్ సెంటర్‌లో, పాలమూరు ప్రధాన సెంటర్లలో బస్ షెల్టర్లు లేవు. దీంతో ప్రయాణికులు బస్సు వచ్చే వరకు షాపుల వద్ద నిలబడి ఉండాల్సి వస్తుంది. దీంతో షాపుల వారి నుంచి ఛీదరింపులు ఎదుర్కొంటున్నారు. ఎండొచ్చినా.. వాన వచ్చినా అయా సెంటర్లలో ప్రయాణికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**ఆటో, బైక్‌ల స్టాండ్‌గా మార్టేరు షెల్టర్లు**

పెనుమంట్ర మండలం మార్టేరు, బ్రాహ్మణచెర్వు ప్రధాన సెంటర్లలోని కొన్ని రోడ్లలో బస్‌షెల్టర్లు ఉన్నప్పటికీ, వాటిని దుకాణదారుల ఆక్రమించేయడంతో ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు. మార్టేరు సెంటర్‌లోని పెనుమంట్ర రోడ్డులో ఉన్న బస్ షెల్టర్ ఆటో, మోటారు సైకిల్ స్టాండ్‌గా మారిపోయింది. ఈ షెల్టర్‌లో ప్రయాణికులకు కూర్చోవడానికి అవకాశం లేకుండా పోయింది. ఇక్కడ రోడ్డుపైనే బస్సు నిలుపుదల చేయాల్సి వస్తుంది. దీంతో ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమస్యలపై గ్రామ పంచాయతీలు కూడా పట్టించుకోకపోవడంతో ఆటో డ్రైవర్లతో పాటు బస్‌స్టాండ్‌ను అనుకుని ఉన్న దుకాణదారుల ఇష్టారాజ్యంగా మారింది. రోడ్డుపైనే మోటరు సైకిళ్లను పార్కింగ్ చేస్తున్నారు. బ్రాహ్మణచెర్వు సెంటర్‌లోని భీమవరం రోడ్డులో బస్ షెల్టర్‌ను నిర్మించాలని, మార్టేరు రోడ్డులో ఉన్న బస్ షెల్టర్‌కు మరమ్మతులు చేసి ఆక్రమణలు తొలగించాలని, నత్తారామేశ్వరం సెంటర్‌లో బస్‌షెల్టర్ నిర్మించి ప్రయాణికులు అధికారులను కోరుతున్నారు.



బ్రాహ్మణచెర్వు సెంటర్‌లో భీమవరం రోడ్డుపై ఉన్న మహిళా ప్రయాణికులు



బ్రాహ్మణచెర్వు సెంటర్‌లో మార్టేరు రోడ్డుపై నిలబడిన ప్రయాణికులు



మార్టేరులో ఆటో, బైక్‌ల స్టాండ్‌గా మారిన పెనుమంట్ర రోడ్డులో ఉన్న షెల్టర్



ప్రయాణికులకు కిక్కిరిసిన తాడేపల్లిగూడెం - ఆచంట ఆర్టీసీ బస్సు

### బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే జైలు శిక్ష



సదస్సులో మాట్లాడుతున్న ఐసీడీఎస్ పీఓ కృష్ణకుమారి

పెనుమంట్ర: బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే రెండేళ్లు జైలు శిక్ష, రూ.లక్ష జరిమానా విధిస్తారని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారి ఎ.కృష్ణకుమారి హెచ్చరించారు. గురువారం మల్లిపూడి గ్రామ రైతు భరోసా కేంద్రంలో ఏర్పాటు చేసిన మిషన్ శక్తి 10 రోజుల అవగాహన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామంలోని సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల మహిళలకు బాల్య వివాహాల నివారణ చట్టంపై అవగాహన కల్పించారు. బాలికలకు 18 సంవత్సరాలు, బాలురకు 21 సంవత్సరాలు నిండకుండా వివాహం చేయడం, ప్రోత్సహించడం కూడా నేరమని తెలిపారు. మహిళలకు ఇబ్బందులు ఎదురైతే ఉమెన్ హెల్ప్ లైన్ 181, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 నంబర్లకు ఫోన్ చేయాలన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పి.వరలక్ష్మి, డ్వాక్రా సీఏ బి.విజయలలిత, అంగన్‌వాడీ కార్యకర్తలు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయుల పాత్ర కీలకం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న సభ్యులు

యలమంచిలి: జాతి నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని రోటరీ క్లబ్ ఆఫ్ గోదావరి పాలకొల్లు అధ్యక్షుడు పులఖండం కీర్తి చంద్ రాయుడు అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ గోదావరి పాలకొల్లు శాఖ పాలకవర్గ సభ్యులు గురువారం పెనుమద్ర మండల ప్రజా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల రోటరీ నేషన్ బిల్డర్ అవార్డు ప్రదాన కార్యక్రమం నిర్వహించారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలో సీనియర్ ఉపాధ్యాయులు ఎంవీవీ సత్యవతి, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయిని వీఏఎన్‌వి పార్వతిలను అవార్డుతో సత్కరించారు. క్లబ్ కోశాధికారి గవర పవన్ నాయుడు, ప్రధానోపాధ్యాయులు గోటేటి వెంకట శేష సాయి, సీనియర్ ఉపాధ్యాయులు సోమంచి శ్రీనివాస శాస్త్రి, పోలిశెట్టి క్రాంతి కుమార్, దిరిశాల లక్ష్మీ మంగాదేవి, సకిలే వెంకటేశ్వరరావు, వర్ధినీడి కృష్ణాంజనేయులు, చిట్టూరి స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వినాయక నిమజ్జనాలు

**ఊరేగింపుల కోలాహలం**

యలమంచిలి: వినాయక చవితి ప్రతిమల నిమజ్జనాలను భక్తులు ఘనంగా నిర్వహిస్తున్నారు. తీన్‌మార్, డప్పులు, డీజే సాంగ్స్, కళాకారుల నృత్యాలతో గణనాథులను ఊరేగించి దొడ్డిపట్ల, లక్ష్మీపాలెం, చించినాడ, బాడవ గ్రామాల వద్ద గోదావరిలో నిమజ్జనం చేస్తున్నారు. మేడపాడు మేడిచర్ల వారి వీధిలో ఏర్పాటుచేసిన గణనాథుడి గ్రామోత్సవం గురువారం నిర్వహించారు. అనంతరం దొడ్డిపట్ల వద్ద గోదావరిలో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నసమారాధన ఏర్పాటుచేశారు.

**పెనుగొండ మండలంలో..**

పెనుగొండ: గణపతి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. రామన్నపాలెంలోని యర్రంశెట్టి వారి పాలెంలో లక్ష్మీ గణపతి యూత్, దొంగగూడెంలో యువత, పెనుగొండ రామచంద్రరావు పేట, శ్రీరామ్‌నగర్ యూత్ ఆధ్వర్యంలో గణనాథుల నిమజ్జనోత్సవాలు ఆకట్టుకొన్నాయి. రామన్నపాలెంలో ఏఎంసీ చైర్మన్ బడేటి బ్రహ్మజీ ప్రత్యేక పూజలు చేసి, నిమజ్జనోత్సవాన్ని ప్రారంభించారు. నిమజ్జనోత్సవాల్లో డీజే సౌండ్‌లతో హోరెత్తించారు. గ్రామోత్సవాలు అనంతరం వశిష్టగోదావరి, నర్సాపురం కాలువల్లో వినాయక ప్రతిమలను నిమజ్జనం చేశారు. పెనుగొండ, వడలి, సిద్ధాంతం, చినమల్లం, ములపర్రు, ఇలపర్రుల్లోనూ నవరాత్రి పూజలు వైభవంగా నిర్వహించారు.



యలమంచిలి : మేడపాడులో నిమజ్జనానికి వెళ్తున్న గణనాథుడు



పెనుగొండ: దొంగగూడెంలో గణపతి నిమజ్జనం



పెనుగొండ: రామన్నపాలెంలో గణపతి నిమజ్జనం

### 13న జాతీయ లోక్ అదాలత్

నరసాపురం: ఈ నెల 13న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు రాజీ చేసేందుకు న్యాయవాదులు కృషి చేయాలని నరసాపురం 10వ అదనపు జిల్లా జడ్జి ఎ.వాసంతి సూచించారు. గురువారం నరసాపురం కోర్టుహాల్‌లో న్యాయవాదులతో ఆమె సమావేశం నిర్వహించారు. కక్షిదారులకు లోక్ అదాలత్ ఉద్దేశాన్ని వివరించాలన్నారు. ప్రతి రోజూ కోర్టు ఆవరణలో నిర్వహించే మధ్యవర్తిత్వాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. జడ్జిలు జి.గంగరాజు, ఆర్ వరలక్ష్మి, ఎస్ రాజ్యలక్ష్మి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి.విశ్వేశ్వరరావు, ట్రెజరర్ పి.శ్రీనివాసరావు, న్యాయవాదులు పాల్గొన్నారు.



**ప్రకటన**

నా క్లయింట్ శ్రీ సూరగన బాల్టి S/o ఆనందరావు గారు నాకు యిచ్చిన సంఙాయిషీపై యావన్మందికి తెలియ చేయునది ఏమనగా.

ఈ దిగువ షెడ్యూలు తాలూకు ఆస్తిని, నాక్లయింటు, శ్రీమతి నందమూరి హెలీనా W/o (లేటు ) డేనియల్ మిల్టన్ గారి తో కొనుగోలు ఒప్పందం చేసుకొనియున్నారు. సదరు ఆస్తిపై ఎవరికైనను చట్ట పరమైన హక్కులు, జప్తులు, మనోవర్తులు, కోర్టు ఆర్డర్లు న్యాయ పరమైన అభ్యంతరములు ఉన్నచో ఈ దిగువ తెలిపిన చిరునామాకు లిఖిత పూర్వకం గాను, రాగిత పూర్వకంగా ఆధారములతో ఈ ప్రకటన తేది నుండి 15 రోజులలోపు తెలియపరచవలెను. తదుపరి వచ్చిన అభ్యంతరములు పరిగణలోనికి తీసుకొనబడవు.

షెడ్యూలు: పశ్చిమ గోదావరి జిల్లా, పాలకొల్లు మండలం, పాలకొల్లు సబ్ రిజిస్ట్రారుంలో చేరిన పాలకొల్లు, మార్కుపేట, 15 వ వార్డు, RS NO. 130/1, TS NO. 888/1, దాఖలా ప్లాటు నెం : 4 దాఖలా 537-8.00 చ.గ.స్థలంలో పడమర వైపు 283-3 చ.గ. అసెస్మెంట్ నెం : 1079011943, దాఖలా డోరు నెం: 23-1-1A, (24-2-1/5) గల రేకుల షెడ్డు స్థలము ఈ క్రింది హద్దుల మధ్య, తూర్పు: నాని రోజిలన్ గారి తాలుకు స్థలం, పడమర : పాలకొల్లు–పెనుమదం రోడ్డు, ఉత్తరం : మున్సిపల్ రోడ్డు, దక్షిణం : పోతిసీడి చల్లాయమ్మ గారి తాలూకు ప్లాట్ నెం.3. స్థలం. ఈ హద్దుల మధ్య 283-3-చ.గ॥ స్థలం మరియు రేకులషెడ్డు.

ఇట్లు :
పి.డి.యస్.వి.బాలాజీ బి.కాం.,బి.యల్.,
సెల్ : 94904 33732
యస్.జ్యోతి యం.బి.ఏ., యల్.యల్.బి.
సెల్ : 87010 15559
పాలకొల్లు, ది.04.09.2025

### సొసైటీ అభివృద్ధి శ్రీరంగనాథరాజు ఘనతే

పెనుగొండ : వల్లూరు సొసైటీని అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజుకే దక్కుతుందని సొసైటీ మాజీ అధ్యక్షుడు నారిన వీర వెంకట సత్యనారాయణ (బాబులు) అన్నారు. గురువారం వైఎస్సార్‌సీపీ వల్లూరు గ్రామ నూతన కమిటీని ఎంపిక చేశారు. అధ్యక్షుడిగా పెచ్చెట్టి సత్యనారాయణను పార్టీ మండల కన్వీనర్ జక్కంశెట్టి చంటి ప్రకటించారు. మరో 20 మందితో కమిటీని ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా బాబులు మాట్లాడుతూ వల్లూరు సొసైటీ ప్రమాణ స్వీకారోత్సవంలో ఆచంట ఎమ్మెల్యే పితాని చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. 2019–24 కాలంలో సొసైటీ ఆదాయం రూ.4 కోట్లు నుంచి రూ.12 కోట్లకు పెంచామన్నారు. రైతులకు అందించిన పరికరాల జాబితా ఉందని చెప్పారు. నియోజకవర్గంలో ఎస్సీ, బీసీలతో పాటు, కాపులకు సొసైటీ అధ్యక్ష పదవి ఇచ్చిన ఘనత శ్రీరంగనాథరాజుకే దక్కుతుందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు సుంకర సీతారామ్, కోట వెంకటేశ్వరరావు, కర్రి వేణుబాబు, ఏనుగుపల్లి వరప్రసాద్, కుసుమే సత్యనారాయణ, బూల ప్రసాద్, మట్టా శివన్నారాయణ, కాపవరపు ఇస్సారావు, అయిల సాయిబాబు, గాజుల పాటి కాంతారావు, కాండ్రేగుల శ్రీను, కొమ్ముల గోపాలకృష్ణ, రాగాన శ్రీను, పంది అప్పారావు,నేలపూడి అబ్బులు, కంబాల సత్యనారాయణ పాల్గొన్నారు. నూతన కమిటీని అభినందించారు.



వల్లూరు వైఎస్సార్‌సీపీ గ్రామ కమిటీని అభినందిస్తున్న నాయకులు

### డ్రెయిన్ నిర్మాణం ప్రారంభం

పెనుమంట్ర: స్థానిక లూథరన్ చర్చి ఎదురుగా ఆర్‌అండ్‌బీ రోడ్డు పక్కన రూ.3 లక్షలుతో చేపట్టిన సిమెంట్ డ్రెయిన్ నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ తాడిపర్తి ప్రియాంక గురువారం ప్రారంభించారు. ఈ నిర్మాణంతో చర్చి, హైస్కూల్ ఎదురుగా ఎంతోకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఈ సమస్య పరిష్కారమవుతుందని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ భూపతిరాజు శ్రీనివాసరాజు, వార్డు సభ్యులు చలమల దుర్గ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



డ్రెయిన్ పనులను ప్రారంభించిన సర్పంచ్ ప్రియాంక

### వైఎస్సార్‌సీపీ లిఖితపూడి కమిటీల నియామకం



వైఎస్సార్‌సీపీ లిఖితపూడి కమిటీ సభ్యులతో నాయకులు

నరసాపురం రూరల్: వైఎస్సార్‌సీపీ అభివృద్ధికి కృషిచేయాలని ఆ పార్టీ కేంద్ర పాలక మండలి సభ్యుడు పీడీ రాజు అన్నారు. గురువారం నరసాపురం మండలం లిఖితపూడి గ్రామంలో పార్టీ గ్రామ, యువజన కమిటీలను నియమించారు. పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా పితాని మురళి, ప్రధాన కార్యదర్శులుగా దీపాటి పద్దాలు, గుత్తుల రమేష్, దిగమర్తి రాముడు, పల్నాటి ఆంజనేయులు, కార్యదర్శులుగా నక్కా డేవిడ్, వీరవల్లి వరప్రసాద్, గోడి చిట్టిబాబు, మాంద్రు యాకోబ్, కార్యవర్గ సభ్యులుగా సిర్రా రాజేష్, తంగెళ్ల సత్యానారాయణ, ఎలమదుర్తి సుబ్బారావు, వీరవల్లి శ్రీనివాస్, బయ్యే యోహాన్, తానుకొండ సీతారామకృష్ణ, పిల్లి పాటియ్య, వీరవల్లి ఆంజనేయులు, గ్రామ యూత్ అధ్యక్షుడిగా వంగలపూడి రవి, రైతు విభాగం అధ్యక్షుడిగా మాంద్రు జాన్, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా జగదేవి రవి, మేధావుల కమిటీ అధ్యక్షుడిగా చింతపల్లి మధుసూదన్, సోషల్ మీడియా అధ్యక్షుడిగా పల్నాటి ఆంజనేయులు నియమితులయ్యారు. కార్యక్రమంలో ఎంపీపీ మైలాబత్తుల సోని, పార్టీ మండల అధ్యక్షుడు ఉంగరాల రమేష్ నాయుడు, రాష్ట్ర కార్యదర్శి దొంగ మురళీ, నాయకులు చొప్పల సూర్యప్రకాస్, దొండపాటి వెంకట్, ఒడుగు సత్యనారాయణ, పులపర్తి ప్రతాప్, కడలి రాంబాబు, కంకటాల పెద్దిరాజు, దొంగ మోహనరావు, రావి బ్రహ్మాజి, బిళ్ల బ్రదర్స్, యర్రంశెట్టి తేజ, కడలి అబద్దం, పులఖండం రామకృష్ణ తదితరులు ఉన్నారు.

### విపత్తుల్లో రక్షణ చర్యలపై అవగాహన

పెనుగొండ: స్థానిక ఎస్వీకేపీ అండ్ డాక్టర్ కేఎస్ రాజు కళాశాలలో ఎన్ఎస్ఎస్, ఎన్‌డీఆర్ఎఫ్‌ల ఆధ్వర్యంలో ప్రకృతి వైపరీత్యాలు, నివారణపై అవగాహన కల్పించారు. ఎన్‌డీఆర్ఎఫ్ ప్రతినిధి శ్రీనివాస్ మాట్లాడుతూ వరదలు, అగ్ని ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన రక్షణ చర్యలను వివరించారు. ఎన్‌డీఆర్ఎఫ్ ఇన్‌స్పెక్టర్ అరుణోదయ దివేది మాట్లాడుతూ దేశవ్యాప్తంగా విపత్తు నిర్వహణ సంస్థ కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు, విద్యార్థులకు కూడా అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ప్రిన్సిపాల్ వైవీవీ అప్పారావు, ఎన్ఎస్ఎస్ అధికారులు టి.దివాకర్, ఆర్ఎన్ శ్రీనివాస్, పి.మీరయ్య పాల్గొన్నారు.



విపత్తుల్లో రక్షణపై అవగాహన కల్పిస్తున్న ఎన్‌డీఆర్ఎఫ్

### 8న చేనేత కార్మిక సంఘం జిల్లా మహాసభ



సమావేశంలో మాట్లాడుతున్న జోగేశ్వరరావు

నరసాపురం: దగ్గులూరులో ఈనెల 8న నిర్వహించే చేనేత కార్మిక సంఘం జిల్లా మహాసభను విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ బూడిద జోగేశ్వరరావు కోరారు. ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశం గురువారం స్థానిక ముద్దాల వారి వీధిలో నిర్వహించారు. జోగేశ్వరరావు మాట్లాడుతూ వ్యవసాయం తర్వాత ప్రాధాన్యత గల రంగం చేనేత రంగమన్నారు. మానవ సమాజానికి నాగరికత నేర్పిన చేనేత కార్మికులు నేడు పాలకులు అవలంబిస్తోన్న కార్పొరేట్ విధానాల వల్ల ఆకలి చావులు, ఆత్మహత్యలు పాల్పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేతపై ఉన్న జీఎస్టీని పూర్తిగా రద్దు చేయాలని, చేనేతకు కేటాయించిన 11 రకాల రిజర్వేషన్లను కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కచ్చితంగా చేనేత వస్త్రాలనే యూనిఫామ్‌గా వాడేటట్టు చర్యలు తీసుకొని చేనేత పరిశ్రమను కాపాడాలని కోరారు. చేనేతను కాపాడుతామని ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకోవాలన్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన నేతన్న నేస్తం పథకాన్ని నిలిపివేయడం దారుణమన్నారు. సమావేశంలో గుడిమెట్ల సుబ్బారావు, బొప్పే శంకరావు, వాసా రామలింగం, అక్కింశెట్టి కోట నాగయ్య, కాసా కోటేశ్వరరావు, అందే శ్రీను పాల్గొన్నారు.

### ఆలమూరులో ఎరువుల షాపు సీజ్

పెనుమంట్ర: మండలంలోని ఆలమూరు గ్రామంలోని ఎరువుల షాపులపై అధికారులు ఆకస్మిక దాడులు చేశారు. రూ.2.35 లక్షలు విలువైన 7.5 మెట్రిక్ టన్నుల ఎరువుల అక్రమ నిల్వలను గుర్తించారు. షాపు యజమానిపై కేసు నమోదు చేశారు. ధనశ్రీ వెంకటేశ్వర ఫెర్టిలైజర్స్‌ను సీజ్ చేసినట్టు అధికారులు తెలిపారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్ డీఎస్పీ సింగలూరు వెంకటేశ్వరరావు, ఇన్‌స్పెక్టర్ పి.శివరామకృష్ణ, విజిలెన్స్ ఏఓ జి.మీరయ్య, ఎస్సై సీహెచ్ రంజిత్ కుమార్, మండల వ్యవసాయ శాఖ ఇన్‌చార్జి క్వాలిటీ కంట్రోల్ రాఘవేంద్రరావు, మండల ఇన్‌చార్జి వ్యవసాయ అధికారి బి.దేవి స్వరూప, వీఆర్ఓ రాజు పాల్గొన్నారు.



ఆలమూరులో ఎరువుల షాపులో తనిఖీ చేస్తున్న అధికారులు



**बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda బ్యాంక్ ఆఫ్ బరోడా**
నరసాపురం బ్రాంచ్, డోర్ నెం.6-14-11, కావలి వారి కాంప్లెక్స్, కోటిపల్లి వారి వీధి, నరసాపురం - 534275, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్.

**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క రూల్ 8(1) ప్రకారం

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము బ్యాంక్ ఆఫ్ బరోడా, నరసాపురం బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో ఋణగ్రహీతలు మరియు హామీదారులు: శ్రీమతి చినమిల్లి శ్రీలక్ష్మి, (లేటు చినమిల్లి ఆనంద్ గోపి ప్రసాద్ గారి లీగల్ వారసురాలు), డి.నెం. 1-153/1, ... జిల్లా - 534275. శ్రీ చినమిల్లి శ్రీనివాసరావు, తండ్రి : సీహెచ్. కృష్ణమూర్తి, డి.నెం. 1-153/1, ... జిల్లా - 534275 (Baroda Home Loan A/c No. 54110600001729, Baroda Home Improvement Loan A/c No. 54110600001904 & Baroda Home Loan Top Up A/c No. 54110600007824) వారు చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.12,32,768/- (అక్షరాల పన్నెండు లక్షల ముప్పై రెండు వేల ఏడు వందల అరవై ఎనిమిది రూపాయలు మాత్రమే) + తేది.31.10.2024 నుండి ఇంకా విధింపని వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తేది.17-04-2025న డిమాండ్ నోటీసు జారీ చేయబడినది.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము తేది. 03-09-2025న దిగువ పేర్కొన్న ఆస్తి స్వాధీనత తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయుడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బకాయి మొత్తం రూ. 12,32,768/- (అక్షరాల పన్నెండు లక్షల ముప్పై రెండు వేల ఏడు వందల అరవై ఎనిమిది రూపాయలు మాత్రమే) + తేది.31.10.2024 నుండి ఇంకా విధింపని వడ్డీ మరియు ఇతర ఛార్జీలు, మొదలగునవి బ్యాంక్ ఆఫ్ బరోడా, నరసాపురం బ్రాంచ్ వారి యొక్క ఛార్జీకి లోబడి ఉంటుందని ప్రత్యేకించి ఋణగ్రహీత/ హామీదారు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (8) నిబంధనల ప్రకారం ...

**స్థిరాస్తి వివరములు:**

సీతారామపురం గ్రామం, ఆర్.ఎస్.నెం. ... లోని 121 చదరపు గజముల విస్తీర్ణం గల నివాస స్థలం మరియు అందు డోర్ నెం.1-135... హద్దులు : తూర్పు : ... గారి ఇల్లు మరియు స్థలం, దక్షిణం : ... గారి ఇల్లు మరియు స్థలం, పడమర : చినమిల్లి ఆంజనేయులు గారి స్థలం, ఉత్తరం: గ్రామ పంచాయతీ రోడ్డు.

తేది : 03-09-2025
ప్రదేశం : నరసాపురం

సం/- చీఫ్ మేనేజర్ / అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా